# మీరేమంటారు....?

కె. యస్. శేఖర్

"ధన్యాస్త ఏవ చపలాయత లోచనానాం
తారుణ్యదర్ప ఘనపీనపయోధరాణామ్,
క్షామోదరోపరి లసత్త్రివళీలతానాం
దృష్ట్వాఽఽకృతిం వికృతమేతి మనో న
యేషామ్"

'అనాఘ్రాతం పుష్పం' ఆమె ఎంతవరకు? అతనితో పరిచయం కలుగవంతవరకు. తరువాత "ఆఘ్రాణితం" కాని "అచుంబితం."

అమృతమయ పుష్పంపై తేనెటీగ వ్రాలకుండా వుంటుందా? ప్రసూనమైనా తన మాధుర్యాన్ని స్వార్థంతో వ్యర్థపుచ్చుకొంటుందా ఆకులచాటున దాగి??

ఇరువురకు పరస్పర బాంధవ్యమున్నా తేనెటీగ సుమముపై వ్రాలదు! కారణం? ప్రత్యక్షం. దానిపై వ్రాలి వెంటనే మధువు గ్రోలితే సంపూర్ణానందాన్ని అనుభవించటం సాధ్యం కాదని దానికి తెలుసు. అందానికి మురుస్తు. ఆహ్వానాన్ని అంగీకరిస్తు. దానిచుట్టు 'ఝుంయ్' మంటు ప్రదక్షిణం చేస్తూ రక్షించుకొంటుంది పరులనుండి.

ఎఱ్ఱగులాబి చెట్టునున్నంతవరకు, ఆ మృదువైన, ఆకుపచ్చని ఆకుల మధ్యమంచు బిందువులతో మిలమిల లాడుచు నేత్రోత్సాహం కలిగిస్తుంది. కాని గోరు నుపయోగించిన వెంటనే, ఆకులు. మంచుబిందువు మటుమాయమై దాని కళను కోల్పోతుంది,

అల్లాగే అమె ప్రేమ మధువును హృదయ కలశంలో పదిలపరిచాడు.

మాటల్లో మధుర వీణారవం వింటూ, చూపుల చల్లదనంలో విశ్రమించి ఊహాసౌధాలు నిర్మిస్తాడు.

అతని సామీప్యంలో, అన్నీ మరచి అమర సౌఖ్యం అనుభవించి, అతని హృదయకలశాన్ని ప్రేమమధువుతో నింపింది ఆమె. సత్యం సత్య ప్రేమికుల నాశీర్వదించాడు.

కాలచక్రం పెడత్రోవ పట్టింది.

పూర్వ ప్రపంచం, పూర్వానుభవం, పూర్వానందం, ఇహ యేమిటి ఆఖరుకు 'అతన్ని' మరచింది పై మెరుగులు, తళుకులు చూచి.

తన ప్రేమామృతాన్ని మరొక మణిమయ రత్నఖచితాలంకార శోభిత కలశంలో నింపదలచింది.

'రాజులును స్త్రీలును నూత్నప్రియులు గదా!'

పువ్వు పువ్వుకూ తిరిగే భ్రమరం ఇంకొకటి వచ్చి వ్రాలుతుంది. 'చంచలహృదయులు' అని వాసికెక్కిన జాతిలోని ఆమె ఆ అవకాశాన్ని జారవిడుస్తుందా?

ఒక చిన్న నిట్టూర్పుతో అతని-హృదయాగ్ని చీల్చి, ఒక కన్నీటి చుక్కతో ప్రేమమధు కలశమును అన్యాక్రాంతం చేసింది. "చంద్రఖండ పాండురంబగు పంచదార రుచింపని వారు లేరు!"

ప్రేమ మధువు అన్యాక్రాంతం కాదు, మరొక మధువుతో నింపుకొంటున్నాడు హృదయ కలశాన్ని. అదే 'ఉమర్ ఖయ్యామ్' ఆనందంతో ఆలింగనంచేసిన 'శీధువు'...బ్రాంది...విస్కీ...జిన్...ఇవి అన్నీ అతనికి అమరరాజ్యాధికారమిచ్చే అమృతాలే-రూపభేదాలతో.

"నిప్పు నార్ప గలిగినదైనను రత్నజ్యోతి నేమి చేయగలదు?"

సత్యం తప్ప అందరూ త్రాగుబోతు అంటారు.

మీరేమంటారు?